ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డిని సన్మానిస్తున్న ట్రస్మా ప్రతినిధులు

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, సెప్టెంబర్ 15: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ అన్నారు. మండలంలోని సోమారం గ్రామంలో పంచముఖ అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కుందూరు రాజేందర్‌రెడ్డి, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుమార్తె మాన్వి పేరిట నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భర్త రాజారామ్మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. డివిజన్ వ్యాప్తంగా సుమారు 2వేల మందికి అన్నదానం చేశారు. గణనాథుడి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి ప్రోగ్రాం చైర్మన్‌గా వ్యవహరించగా, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మధుసూదన్‌లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంఈవో రాము, ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్‌రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్‌రావు, గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన సలహాదారు శంభారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఖలీద్ పాషా పాల్గొన్నారు.

అంబాల శ్రీధర్‌కు నంది పురస్కార ప్రదానం

దేవరుప్పుల, సెప్టెంబర్ 15: షార్ట్ ఫిలిం రంగంలో విశిష్ట సేవలకుగాను అంబాల శ్రీధర్‌కు పురస్కారం లభించింది. కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్–తెలుగు వెలుగు సాహితీ వేదిక సంయుక్తంగా విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో తెలుగు భాషా దినోత్సవం, గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు నంది జాతీయ పుస్కారాన్ని శ్రీధర్‌కు ప్రదానం చేశారు. దేవరుప్పుల తహసిల్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీధర్ కరోనా సమయంలో మానవ సంబంధాలు, కుటుంబాల్లో దయనీయ స్థితిపై తీసిన షార్ట్ ఫిలింకు పురస్కారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పూర్వ నాసా శాస్త్రవేత్త చందు సాంబశివరావు, అధికార బాషా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభ్యులు కత్తి వెంకటేశ్వర్లు ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు శాంతిబాయి చేతుల మీదుగా శ్రీధర్ అవార్డును అందుకున్నారు.

సీతారాం ఆశయ సాధనకు కృషి చేయాలి

గాన్ల, సెప్టెంబర్ 15: సీతారాం ఏచూరి మరణం బడుగు బలహీన వర్గాలు, కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కందునూరి శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం మంగపతి భవనంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీతారాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, కోటయ్య, ప్రసాద్, రామకృష్ణ, రాంబాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME

★I, HALEEMUNNISA BEGUM (OLD NAME) R/o. H.NO.14-6-40/2, NIZAMPURA, MANDI BAZAR, WARANGAL, TELANGANA . CHANGED MY NAME AS SAJIDA HALEEMA (NEW NAME) W/o. MOHAMMED KHALIQUZZAMAN.
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 15: మహబూబాబాద్‌లోని నిజాం చెరువు వద్ద సోమవారం గణపతి నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. ఆదివారం నిజాం చెరువు వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్, శాంతిభద్రత సమస్యలు రాకుండా చూడాలన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గణేశ్ నిమజ్జనం పూర్తి చేసేందుకు సిబ్బంది వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. చెరువు వద్ద గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, బోట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు సూచించిన ప్రాంతాల్లో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

మిలాద్–ఉన్–నబీ పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు గ్రహించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని పేర్కొన్నారు. అదే విధంగా ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఈ నెల 17న హైదరాబాద్‌లోని బేగంపేట మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవనంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ప్రజావాణి నోడల్ అధికారి తెలిపారన్నారు. 20న జరిగే ప్రజావాణి యథావిధిగా ఉంటుందని పేర్కొన్నారు.

మహబూబాబాద్ రూరల్: నిజాం చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

గణనాథుడి శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 15: జిల్లా లో సోమవారం గణపతి నిమజ్జనం శోభాయాత్రను భక్తులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఖచ్చితంగా పోలీసుల నియమాలు పాటించాలని, అధిక సౌండ్ ఉన్న డీజేలు, పటాకులకు అనుమతి లేదన్నారు. మద్యం తాగి విగ్రహాలు తీసుకెళ్లే వాహన డ్రైవర్లను అనుమతించమని, రెచ్చగొట్టే నినాదాలు చేయవద్దన్నారు. గణేశ్ నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు.

గార్లలో ఏర్పాట్లను ఏరిశీలించిన డీఎస్పీ

గార్ల: మండల పరిధిలోని పాకాల ఏరు, రాంపురం చెక్‌డ్యామ్‌పై ఏర్పాటు చేసిన వినాయన నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం డీఎస్పీ తిరుపతి సిబ్బందితో కలిసి పరిశీలించారు. నిమజ్జన సమయంలో వరుస క్రమంలో విగ్రహాలను తీసుకొచ్చి అవాంచనీయ ఘటనలు జరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీఐ రవి, ఎస్సై జీనత్‌కుమార్, సెక్రటరీ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

మరిపెడ: మాకుల చెరువుద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరాకుమారి, ఎస్సై సంతోష్

మాకుల చెరువు వద్ద ఏర్పాట్ల పరిశీలన

మరిపెడ: మండలంలోని మాకుల చెరువు వద్ద ఆదివారం గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరకుమారి, ఎస్సై సంతోష్ పరిశీలించి మాట్లాడారు. మరిపెడ పట్టణానికి చెందిన గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు తమ వినాయక విగ్రహాల నిమజ్జనానికి మాకుల చెరువులో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది ఉన్నారు.

ప్రశాంత వాతావరనంలో జరుపుకోవాలి

గార్ల: ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ తిరుపతి

కురవి: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ సీఐ సదయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పెద్దచెరువును, ఇటీవల వరదలకు కొట్టుకుపోయిన రోడ్డు మరమ్మతులను పరిశీలించారు. నిర్వాహకులు, నరభక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. సీరోలు మండలంలోని గణపతి మండపాల నిర్వాహకులు సమన్వయంతో చెరువుల వద్ద నిమజ్జనం చేయాలని ఎస్సై నగేశ్ తెలిపారు.

'సాయుధ పోరాట వారసులే కమ్యూనిస్టులు'

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ సాయుధ పోరాట వారసులే కమ్యూనిస్టులని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో భూపోరాటాలు చేయాలని, ప్రపంచ చరిత్రల్లోనే సువర్ణ అక్షరాలతో సాయుధ పోరాటం లిఖించబడిందన్నారు. పెత్తందారులకు వ్యతిరేకంగా ఊరంతా ఐక్యంగా ఉండి పోరాటం జరిగిందన్నారు. సమావేశంలో సాదుల శ్రీనివాస్, రాజన్న, రాజు, హేమా నాయక్, నాగన్న, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

కురవి: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సుధాకర్‌రెడ్డి, నాయకులు

కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేనివి

కురవి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ వారోత్సవంలో భాగంగా ఆదివారం కురవి మండల సమితి ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద జెండా ఆవిష్కరించి, అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య శక్తుల దోపిడీ దొరల ఆగడాలు, రజాకార్ల దాడులు, నిజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల నాయకత్వంలో మహోన్నతమైన పోరాటం చేసి 3000 మంది ప్రాణాలర్పించారన్నారు. పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, రమేశ్, వెంకన్న, దూదికట్ల సారయ్య, పెద్ది శ్రీను, బాబు, నాగేశ్వరరావు, వెంకన్న, సరస్వతి, జ్యోతి పాల్గొన్నారు.

దంతాలపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ

దంతాలపల్లి: మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 18 వరకు చేపట్టనున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విజయాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను అదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో జాప్యం చేస్తోందన్నారు. యాకయ్య, లిగయ్య, ప్రవీన్, వెంకన్న పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

చిన్నగూడూరు, సెప్టెంబర్15: పోలీస్‌స్టేషన్ ఆవరణలో మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. బాధితులు ఉగ్గంపల్లికి చెందిన గంగరబోయిన వెంకన్న– హైమ దంపతుల కథనం ప్రకారం.. వెంకన్న తన సోదరుడు (కజిన్) గంగరబోయిన వీరన్న వద్ద ఎకరం పొలం రూ.16.60లక్షలకు కొని మూడు వాయిదాల్లో డబ్బులు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకొని, మొదటి కిస్తీ కింద సుమారు రూ.4లక్షలు చెల్లించాడు. ఇటీవల వీరన్న మొత్తం డబ్బులు చెల్లించాలని పెద్దమనుషుల సమక్షంలో ఒత్తిడి చేసినట్లు తెలిపారు. వాయిదాల ప్రకారం డబ్బులు చెల్లిస్తానని చెప్పినా వినకుండ తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పోలీసులను ఆశ్రయించినా వారు సైతం ఒత్తిడి చేశారని, అక్కడ తమకు న్యాయం జరుగలేదన్నారు. ఒక్కసారిగా అంత డబ్బు చెల్లించలేమని మనస్తాపంతో పోలీస్‌స్టేషన్ ఆవరణలో హైమ పురుగుల మందు తాగింది. దీంతో కుటుంబ సభ్యులు, పోలీసులు జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

చికిత్స పొందుతున్న హైమ

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విజయ్‌కుమార్(ఫైల్)

కేసముద్రం: పురుగుల మందు తాగిన రైల్వే ఉద్యోగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. మండలంలోని ఇంటికన్నే గ్రామానికి చెందిన కాడబోయిన విజయ్‌కుమార్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడు. కొన్ని రోజుల నుంచి అనారోగ్యానికి గురై, ఆర్థికంగా ఇబ్బంది పడుతూ, జీవితంపై విరక్తి చెంది ఈ నెల 12న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య మణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 15: కారు ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన మహబూబాబాద్ పట్టణ శివారులో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఏటిగడ్డ తండాకు చెందిన బానోత్ సాయిరామ్, గుగులోత్ నితిన్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలో నర్సంపేట నుంచి వస్తున్న కారు ఢీకొట్టడంతో ఇద్దరి కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే దవాఖానకు తరలించినట్లు స్థానికులు పేర్కొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

చిన్నగూడూరు, సెప్టెంబర్ 15: మండలంలోని మంగోరిగూడెంలో వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన డెంకల పద్మ (45)వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మన్నెగూడెంలో వ్యక్తి..

డోర్నకల్: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సీరోలు మండలంలోని మన్నెగూడెంలో ఆదివారం జరిగింది. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పీ వినేశ్(23)కు ఏప్రిల్‌లో కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన కరుణశ్రీతో వివాహం జరిగింది. ఈ నెల 11న భార్యతో కలిసి అత్తగారింటికి బర్లగూడెం వెళ్లిన వినేశ్ తిరిగి ఇంటికి ఒక్కడే వచ్చాడు. ఈ నెల 14న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని వినేశ్ తండ్రి బాలూ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నెల్లికుదురు, సెప్టెంబర్ 15: మండలంలోని సొల్లతండా గ్రామ పంచాయతీ పరిధి బాడువ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ దేవ తండ్రి సోమ్లా అనార్యోగంతో ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరామర్శించారు. సోమ్లా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎర్రబెల్లిగూడెం సొసైటీ చైర్మన్ దేవేందర్‌రావు ఇంటికి వెళ్లి ఆయన తల్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బత్తిని అనిల్, నాయకులు మంగ్యా, బిక్కు, బొమ్మర అనిల్, రాము ఉన్నారు.



సోమ్లా మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

కేసముద్రం, సెప్టెంబర్ 15: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు ఇంటి స్థలం కేటాయించి డబుల్ బెడ్‌రూం నిర్మించి ఇవ్వాలని ఉద్యమకారుడు చాగంటి కిషన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలకు రూ.25వేల పింఛన్ అందించాలని, అర్హులైన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. సమావేశంలో గుగులోత్ దస్రూనాయక్, భట్టు శ్రీను, పింగిలి శ్రీనివాస్, షేక్ ఖాదర్, దండు శ్రీను, చిట్యాల వీరన్న, జనిగల పరమేశ్వర్, కొలిపాక వెంకన్న, మంద భాస్కర్, వేం నర్సింహారెడ్డి, బాలమోహన్, సోమారపు వెంకటయ్య, వంగాల అశోక్, జనిగల కొమురయ్య తదితరులు ఉన్నారు.

నేడు ఉద్యమకారుల జనచైతన్య యాత్ర

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో నేడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనచైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమకారుల ఆధ్వర్యంలో చేపట్టే జనచైతన్య వేదికకు రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసులు హాజరవుతారని, అధిక సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొనాలని పేర్కొన్నారు.



కేసముద్రం: సమావేశంలో పాల్గొన్న ఉద్యమకారులు

బదిలీ అయిన ఉద్యోగులను రిలీవ్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 15: జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖలో బదిలీ అయిన ఉద్యోగులను రిలీవ్ చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా సంక్షేమశాఖ డీడీ బదిలీ అయిన జూనియర్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. బాలాజీ నాయక్, వెంకన్న, రమేశ్, హతీరామ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలి : సీఐ

తొర్రూరు, సెప్టెంబర్ 15: ప్రజలు ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని తొర్రూరు సీఐ జగదీశ్ అన్నారు. వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్ రోడ్డులో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద శనివారం రాత్రి అసోసియేషన్ అధ్యక్షుడు కందగట్ల సోమశేఖర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సీఐ విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పద్మం యాదగిరి, కోశాధికారి బిజ్జాల సోమయ్య, కౌన్సిలర్ కొలుపుల శంకర్, గౌరవ అధ్యక్షుడు రేగురి నర్సయ్య, సభ్యులు, కల్చరల్ కోఆర్డినేటర్ మిమిక్రీ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

గణనాథుడికి పూజలు చేస్తున్న సీఐ జగదీశ్, ఎస్సై ఉపేందర్

పీఎస్‌గూడెం వద్ద నిమజ్జనానికి అనుమతిలేదు : సీఐ

మరిపెడ, సెప్టెంబర్ 15: మండలంలోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద ఆకేరు వాగులో వినాయక నిమజ్జనానికి అనుమతి లేదని, ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో బ్రిడ్జి వద్ద పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, ఎలాంటి వాహనాలను అనుమతించడం లేదన్నారు. వినాయక విగ్రహాలను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేయాలన్నారు. మున్సిపల్ కేంద్రం, శివారు తండాల వాసులు మాకుల చెరువులో నిమజ్జనం చేయాలని సూచించారు.

ధర్నాను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 15: హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ ఆఫీస్ ఎదుట ఈ నెల 23న చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ నాయకుడు జబ్బార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని భవన నిర్మాణ కార్యాలయంలో ధర్నా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల బోర్డు నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర రంగాలకు వాడుకుంటోందని, దీంతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని, వెల్ఫేర్ బోర్డ్ ద్వారా కార్మికులకు అందించాలన్నారు. సోమయ్య, శ్రీను, నాగరాజు, మధు, వెంకన్న పాల్గొన్నారు.

సూర్ణపు సావిత్రికి ఘన నివాళి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 15: సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పలువురు ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు సోమయ్యను పరామర్శించారు. అనంతరం సావిత్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారిలో శివరాజ్, మూలగుండ్ల వెంకన్న, పోతురాజు, వెంకన్న ఉన్నారు.

వ్యవసాయ బావిలో పడి ఒకరి మృతి

మరిపెడ, సెప్టెంబర్ 15: విద్యుత్ మోటర్‌ను బయటకు తీస్తున్న క